మన ప్రెసిడెంట్ నుంచి లేఖ డిసెంబర్ 9, 2020

ప్రియమైన భాగస్వామికి,

గౌరవనీయ సుప్రీం కోర్టు జారీ చేసిన ఉత్తర్వు పై మరియు ఓటింగ్ కసరత్తుపై మనం వెళ్తున్న విధానంపై తాజా సమాచారం నేను మీతో ఇప్పటికే పంచుకున్నాను. ఓటింగ్ ప్రక్రియ నిర్వహణపై మనం పని చేయడం కొనసాగిస్తున్న నేపథ్యంలో గౌరవనీయ సుప్రీం కోర్టు నుంచి తదుపరి అప్ డేట్స్ ఉన్నాయి. నేడు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వు సారాంశాన్ని మీతో పంచుకోవడం ముఖ్యమని నేను భావిస్తున్నాను.

- 2021 జనవరి మూడోవారం నాటికి షెడ్యూల్ చేయబడిన తదుపరి హియరింగ్ వరకు కూడా రిడెంప్షన్ల నిలిపివేత కొనసాగుతుంది.
- నిబంధన 18(15)(సి) కింద వోటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు సెబీ ఒక పరిశీలకుడిని నియమించనుంది. వోటింగ్ ఫలితాలు మరియు పరిశీలకుడి నివేదిక సీల్డ్ కవర్ లో గౌరవనీయ సుప్రీం కోర్టుకు సమర్పించబడుతాయి.

దీని అర్థం ఏమిటంటే...

సెబీ (మ్యూచువల్ ఫండ్) రెగ్యులేషన్ 1996 యొక్క నిబంధన 18(15)(సి) కింద ఆరు స్కీమ్ ల మూసివేత కు యూనిట్ హోల్డర్ల సమ్మతి కోరే విషయంలో తదుపరి చర్యలు తీసుకోవడాన్ని మేము కొనసాగిస్తున్నాం.

గరిష్ఠంగా పాల్గొనేలా చేసేందుకు గాను, యూనిట్ హోల్డర్ల సమ్మతి కోరే ప్రక్రియ 'ఎలక్ట్రానిక్ ఓటింగ్' ద్వారా మరియు ఆ తరువాత వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా జరుగుతుంది. 2020 డిసెంబర్ 26న ఉదయం 9 గంటల నుంచి (ఐఎస్టీ) పోర్టల్ తెరిచే ఉంటుంది, 2020 డిసెంబర్ 28 సాయంత్రం 6.00 గంటల దాకా (ఐఎస్టీ). ఆ తరువాత ఇ-ఏజీఎం (యూనిట్ హోల్డర్ల సమావేశం) 2020 డిసెంబర్ 29న జరుగుతుంది. అంతకు ముందు ఓటు వేయని యూనిట్ హోల్డర్లు గనుక యూనిట్ హోల్డర్ల సమావేశానికి హాజరైతే ఇ-ఏజీఎం సందర్భంగా కూడా ఆ యూనిట్ హోల్డర్లు ఓటు వేసేందుకు అనుమతించబడుతారు.

రాబోయే రోజుల్లో యూనిట్ హోల్డర్లు కెఫిన్ టెక్నాలజీస్ నుంచి యూజర్ ఐడీ మరియు పాస్ వర్డ్ పొందుతారు. ఈలోగా నేను మరియు నా జట్టు అంతా కూడా మీ సందేహాలను తీర్చేందుకు సిద్ధంగా ఉంటాం.

ఇప్పటి వరకూ మా ఇన్వెస్టర్లు మరియు భాగస్వాములు అందిస్తున్న మద్దతుకు గాను మా ధన్యవాదాలు. ఈ స్కీముల మూసివేతకు సంబంధించి సమ్మతి ఓటు విజయవంతమయ్యేందుకు మీ మద్దతును కోరుతున్నాం.

ప్రభావితమయ్యే ఇన్వెస్టర్లందరికి కూడా ఇదే విధమైన సమాచారాన్ని పంపించినట్లుగా దయచేసి గుర్తించగలరు.

మరేపైనా సందేహాలుంటే దయచేసి 1-800-425-9100 లేదా 1-800-258-9100 పై డెడికేటెడ్ హెల్ప్ లైన్ ను సోమవారం నుంచి శుక్రవారం దాకా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్యలో మరియు శనివారం నాడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల దాకా కాల్ చేయగలరు. లేదంటే, మీరు distserve@franklintempleton.com కు మెయిల్ కూడా చేయవచ్చు. సురక్షితంగా మరియు ఆరోగ్యవంతంగా ఉండండి

భవదీయ

సంజయ్ సప్రే

ప్రెసిడెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ అసెట్ మేనేజ్ మెంట్ (ఇండియా) ప్రై.లి.

Disclaimer

The information contained in this communication is not a complete representation of every material fact and is for informational purposes only. Statements/ opinions/recommendations in this communication which contain words or phrases such as “will”, “expect”, “could”, “believe” and similar expressions or variations of such expressions are “forward – looking statements”. Actual results may differ materially from those suggested by the forward-looking statements due to risk or uncertainties associated with our expectations with respect to, but not limited to, exposure to market risk, general economic and political conditions in India and other countries globally, which have an impact on the service and / or investments. The AMC, Trustee, their associates, officers, or employees or holding companies do not assure or guarantee any return of principle or assurance of income on investments in these schemes. Please read the Scheme Information Document carefully in its entirety prior to making an investment decision and visit our website http://www.franklintempletonindia.com for further details.

మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్ లకు లోబడి ఉంటాయి, స్కీమ్ సంబంధిత అన్ని డాక్యుమెంట్లను జాగ్రత్తగా చదవండి